# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

- నర్సరీ టూ డిగ్రీ, ఇంజనీరింగ్ అన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం చేయాలి
- విద్యా హక్కు చట్టంను పకడ్బందీగా అమలు చేయాలి
- గురుకుల ఇంటర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్




**విశ్వంభర, హైదరాబాద్ :** ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యాని, ఆ విద్యనే నేటి పాలకులు భ్రష్టుపట్టుస్తున్నారని, విద్యా హక్కు చట్టంను పకడ్బందీగా అమలు చేసి ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని, వివక్షతపూరితంగా మాట్లాడిన గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి వెంటనే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ భ్రష్టుపట్టుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం2020 పేరుతో విద్యా కార్పొరేటికరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు.

రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యా శాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్య లో 10,519 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిలో 22 జిల్లాల్లో సైతం విద్యాశాఖ అధికారులు (డిఇఓ) లేరని, కళాశాల విద్యాలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్న ఖాళీలను భర్తీచేయలేదని, అదేవిధంగా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఒకవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్డు అదుపు లేకుండా రాష్ట్ర మంతటా వ్యాపించడం వాటికి విద్యాశాఖ అనుమతులు వస్తున్నాయా లేక గుర్తింపు లేకుండా వెలుస్తున్నాయా అనే విషయాలను విద్యాశాఖ అధికారులు స్వేతపత్రం విడుదల చేయాలని, గుర్తింపు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. నర్సరీ టూ పీజీ, ఇంజనీరింగ్ అన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని, విద్యా హక్కు చట్టంలో పేర్కొన్న విధంగా ప్రతీ ప్రైవేటు పాఠశాల మొత్తం సీట్లలో నాలుగోవంతు (25 శాతం) పేదలకు ఉచితంగా కేటాయించి విద్యా హక్కు చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆఫీసర్ అలుగు వర్షిణి విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగిస్తే తప్పు లేదని అనడం అత్యంత వివాదాస్పదమైన వివక్షతతో కూడిన విషయమని విమర్శించారు. వీరి మాటల వెనుక ప్రభుత్వ గురుకులాల విద్యావ్యవస్థను నాశనం చేయాలనే కుట్రలో భాగమే కావొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విద్య కోసం వచ్చిన పిల్లలతో టాయిలెట్లు కడిగిపించటం అనేది విద్యా వ్యవస్థపై మచ్చని, ఇది స్కూలా..? లేక జైలులో శిక్ష విధించే శిబిరమా..? పిల్లల మెదళ్లపై వ్రేళ్ళతో మురికి రాస్తుందా? అని ప్రశ్నించారు. ఇంత దుర్మార్గమైన మాటలు మాట్లాడడం దారుణమని, ఇది పేద విద్యార్థులపై జరుగుతున్న దౌర్జన్యమని, ఎస్సీ గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణికి చిత్తశుద్ధి ఉంటే బాధ్యత రాహితమైన మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలని, వారిని విధులు నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాలలను ఎత్తివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని, ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో, జేఈఈ, ఏప్ సెట్ ఫలితాల్లో గురుకుల ఇంటర్ విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలతో పోటీ పడి మరి మంచి ర్యాంకులు, మార్కులు సాధించారని అలాంటప్పుడు విద్యార్థులు లేరనే సాకుతో కళాశాలలను మూసివేయడం కన్నా కళాశాలలను అభివృధి చేసి నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని, గురుకుల కళాశాలలో సరైన వసతులు కల్పించి నాణ్యమైన ఆహార భోజనాన్ని అందిస్తే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని అన్నారు.

ప్రభుత్వం వెంటనే ఎస్సీ గురుకుల కళాశాలల ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇంతవరకు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, గ్యార నరేష్, బానోత్ రఘురాం, గ్యార క్రాంతి, రహమాన్, బరిగల వెంకటేష్, బాలసాని లెనిన్, కాసోజ్ నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, మచ్చ రమేష్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, భాషబోయిన సంతోష్, ముదిగొండ మురళికృష్ణ, కుమ్మరి సాగర్, జోసెఫ్, ప్రవీణ్, వి. ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, దినకర్, నరేష్, చరణ్, ఉప్పల ఉదయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బీసీ మహాసభ జిల్లా అధ్యక్షురాలిగా పసుల రమాదేవి

**విశ్వంభర, బషీర్ బాగ్:** మహిళలు చైతన్యవంతం అయితేనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని తెలంగాణ బీసీ మహాసభ జిల్లా అధ్యక్షురాలు పసుల రమాదేవి అన్నారు. తెలంగాణ బీసీ మహాసభ మహబూబ్ నగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా పసుల రమాదేవి, ఉపాధ్యక్షురాలుగా మంజుల, కుమ్మరి జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా మేకల అరుణ, గాడీల మాధవి లత, కార్యదర్శిలుగా బండారి జయమ్మ యాదవ్, కెంధ్యాల పద్మ యాదవ్, కుర్వ ప్రసన్నలక్ష్మి, సంయుక్త కార్యదర్శి మంగలి మంగమ్మా, కోశాధికారి పసుల అనురాధ లను నియమిస్తున్నట్లు తెలంగాణ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, వెన్నశెట్టి కుమ్మరి రామ చంద్రయ్య లు తెలిపారు. ఆదివారం తెలంగాణ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ బీసీ మహిళలు రాజకీయ చైతన్యవంతంగా మారి రాజ్యాధికారం వైపు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. మహిళలంటే కేవలం ఓటు బ్యాంకుగా మారడం సమంజసం కాదని రాజ్యాధికారం లో తమ భాగం కూడా ఉండాలని అన్నారు. తామెంతో తమకంత అన్ని స్థాయి పదవులలో వాటా దక్కాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ ప్రకారంగా సీట్ల కేటాయించాలని ఆమె అన్ని పార్టీలను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు అంది పుచ్చుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య, హరిప్రకాష్ గౌడ్, కుర్మయ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ, కార్యదర్శి చంద్రకళ ముదిరాజ్, మహాసభ అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, కుమ్మరి సంఘం అధ్యక్షులు బుగ్గయ్య బస్వరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపంపుల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

## రూ.6 లక్షల అంబేద్కర్ కాంస్య విగ్రహం వితరణ..

### రేపు ఇనుగుర్తిలో విగ్రహ ఆవిష్కరణకు సర్వంసిద్ధం..



**విశ్వంభర, ఇనుగుర్తి :** భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రపంచానికి దార్శనికునిగా నిలిచిన అపర మేధావి,భారతరత్న అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని వితరణ చేసిన ఎంపి రవిచంద్రకు నమామి. మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని గత బాబాసాహెబ్ విగ్రహానికి పగుళ్లు ఏర్పడడంతో ఇనుగుర్తి పట్టణానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం భీంరావు కొత్త స్టాచ్యు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ మేరకు ఇనుగుర్తి ముద్దుబిడ్డ, గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత, ఎంపీ(రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్రను కలిసి రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటుకు అభ్యర్థించారు.ఎన్నో నూతన ఆలయాలను నిర్మించి, మరెన్నో పునః నిర్మాణం చేసి,ఎంతోమంది పేదలకు ఆపన్న హస్తం అందించి, ఎందరో జీవితాలను నిలబెట్టిన దాన గుణశీల మహోన్నత వ్యక్తి రవిచంద్ర వెంటనే ఒప్పుకున్నారు.రూ. 6 లక్షల విలువ గల సర్వాంగ సుందర తేజోవిరజిత మైన కాంస్య విగ్రహాన్ని బహుకరణ చేశారు.దీంతో రవిచంద్ర కు అంబేద్కర్ పై గల అపార గౌరవం,దళిత బడుగు బలహీన వర్గా ల పై ప్రేమ మరోసారి తేటతెల్లమైంది.అంబేద్కర్ యువజన సంఘంతో పాటు,అన్ని వర్గాల వారు,పార్టీలకతీతంగా ఇనుగుర్తి పట్టణవాసులు, మండల ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవు తున్నాయి.

రేపు భీంరావు విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం..

సమ సమాజ నిర్మాణానికి పాటుపడ్డ డా.భీంరావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ రేపు (జూన్ 3 బుధవారం) జరగనుంది. ఇందుకోసం ఇనుగుర్తి పెద్ద బస్టాండు ముస్తాబయింది. దీనికి ఎంపీ రవిచంద్రతోపాటు, ఆయన సోదరులు టిఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్, పెద్దిరాజు దేవేందర్ వెంకన్న లాతోపాటు కుటుంబ సభ్యులను, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ తో పాటు వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులను అతిరథ మహారతులను పలువురు అధికారులను అంబేద్కర్ యువజన సంఘం ఆహ్వానించినట్లు తెలిపింది. కాగా ప్రతిమ ఆవిష్కరణ రోజైన బుధవారం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొన నుంది.

## బండి సంజయ్ కుమార్ మాటలు అర్థ రహితం



**విశ్వంభర, కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్థరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆనాడు పాకిస్థాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందని ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గా మాతాగా అభివర్ణించారని బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములైన మీరు ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ల్ వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించడమేంటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్,బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరస్తున్నామని అన్నారు.రాజీవ్ యువవికాసం ద్వారా స్వయంఉపాధి కల్పన కల్పించడాన్ని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,మ్యాకలనర్సయ్య,ఎట్టం వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదానం





**విశ్వంభర, సూర్యాపేట :** రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకులు రమేష్ రెడ్డి అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ మాట్లాడుతూ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా పలు చోట్ల అన్నదానం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ప్రజా నాయకుడైన పటేల్ రమేష్ రెడ్డి మరిన్ని ఉన్నత స్థాయి పదవులు పొంది ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిరోజ్, షారుక్, సమీర్, మధు, సిద్ధు,శ్రీను, అల్తాఫ్, మజుద్,నసీర్, మల్లేష్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి



**విశ్వంభర, అనంతపురం :** అనంతపురం ఓపెన్ ఎయిర్ జైల్ ప్రాంగణం రెడ్డిపల్లి లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి ఇలియాజ్ భాషా , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , సూపరిండెంట్ జైల్స్ రహమాన్ , జైలర్ నాగరాజ్ , మధుసూదన్ రెడ్డి ,చీఫ్ హెడ్ వార్డ్ దివాకర్ , ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్ ,మరియు వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ , యోగాంధ్ర నోడల్ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతు ఓపెన్ ఎయిర్ జైల్ అధికారులు సిబ్బంది , ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , ఓపెన్ ఎయిర్ జైల్ లో జరగడానికి సహకరించిన సూపరిండెంట్ రహమాన్ కు ధన్యవాదాలు తెలిపారు.



శేరిలింగంపల్లి నియోజక వర్గం నల్లగండ్లలో గల శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయం , కళ్యాణ మహోత్స వానికి హాజరైన, పిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, మరియు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు . పలువురు గ్రామస్తులు గుడి సభ్యులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

- విశ్వంభర, శేరిలింగంపల్లి

# అందాల పోటీలపై చూపిన శ్రద్ధ ప్రకృతి పరిరక్షణపై చూపండి



**విశ్వంభర, హైదరాబాద్:** అందాల పోటీలకు ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ప్రకృతి పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" (EPDC) తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పచ్చదనాన్ని కాపాడటానికి బదులు, చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఈపిడిసి వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానైనా చెట్ల పరిరక్షణకు పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలని ఆయన తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేశారు.నిరంతర చెట్ల విధ్వంసం కొన్ని ఉదాహరణలు:
రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని పలు సంఘటనలను ఉదాహరణగా చూపారు.

* 6 నెలల క్రితం బాలానగర్ ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో భారీ చెట్లు నెలకూలాయి.
* అదే సమయంలో చిక్కడపల్లి ప్రాంతంలో ఒక ప్రభుత్వ కార్పొరేషన్ చెందిన ప్రాంగణంలో పదుల సంఖ్యలో చెట్లు మాయమయ్యాయి.
* అంతకుముందు తెలంగాణ లేబర్ కమీషన్ కార్యాలయం లో వందల సంఖ్యలో చెట్లు మంటల్లో ఆహుతయ్యాయి.
* కూకట్పల్లి ప్రాంతంలో లక్షల చెట్లతో నిండిన ఒక ప్రాంతం పచ్చ విధ్వంసానికి గురవుతోందని, దీనిపై అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సంఘటనలు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఈపిడిసి ప్రశ్నలు:
సమాజం సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణం సమతుల్యంగా, ప్రకృతి పటిష్టంగా ఉండాలని, అందుకు చెట్ల సంఖ్య నిండుగా ఉండాలని EPDC పేర్కొంది. కానీ, రాష్ట్రంలో అందుకు భిన్నంగా పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి నాయనానందం కోసం అందాల పోటీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన తెలంగాణ సర్కారు ప్రకృతి అందం కోసం ఎందుకు పూనుకోవడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేట్ ప్రాంతాల్లో కూడా చట్టానికి విరుద్ధంగా చెట్ల నరికివేత కొనసాగుతున్నా పట్టించుకునే వ్యవస్థ లేదన్నారు. ఒకవైపు పచ్చదనం లోపంతో అనేక రకాల కాలుష్యాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నా పాలకుల్లో చేతన కనిపించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నెలరోజుల అందాల పోటీలతో సమాజానికి ఒనగూడిన ప్రయోజనం ఏమిటో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే ప్రకృతి పరిరక్షణతో అందివచ్చే ప్రయోజనం, లోపంతో జరిగే నష్టం ఏమిటో చెప్పే సమాధానం కౌన్సిల్ దగ్గర ఉందని రంగయ్య ఘాటుగా పేర్కొన్నారు.

వాల్టా చట్టం మనుగడపై సందేహాలు:
అసలు ఈ రాష్ట్రంలో వాల్టా చట్టం మనుగడలో ఉన్నట్టా? లేనట్టా? అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో యూబిడి (అర్బన్ బయో డైవర్సిటీ) అధికారులు, ఫారెస్ట్ అధికారులు వాల్టా చట్టాన్ని వారి స్వలాభానికి ఉపయోగించుకుంటున్నారే తప్ప, చెట్ల సంరక్షణ చేస్తున్నారన్న భరోసా కనిపించడం లేదని వాపోయారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మూసీనది ప్రక్షాళన, హైడ్రా వ్యవస్థతో చెరువుల సంరక్షణ జరుగుతుందనుకున్న ఆశ కూడా తేలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని రంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణకు ఆశలు కల్పించారని, కానీ అధికారుల తీరుతో ప్రకృతి విధ్వంసం ఆగడం లేదని అన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధి ప్రదర్శించి, ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెట్ల పరిరక్షణకు ఒక పటిష్ట చట్టం హామీ ఇవ్వాలని ఈపిడిసి తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేస్తోంది. లేదంటే, రాబోయే తరాలు తీవ్ర పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని రంగయ్య హెచ్చరించారు.